విశాలాంధ్ర
విజయనగరం
పేజి నెం. 8
ఆదివారం 14 ఏప్రిల్ 2024

జాతీయ రహదారిపై లారీ బోల్తా

విశాలాంధ్ర - రామభద్రపురం : మండల కేంద్రంలో 26వ నెంబరు జాతీయ రహదారిపై పెద్దపల్లి వీధి జంక్షన్ వద్ద మంగళ వారం మధ్యాహ్నం విశాఖపట్నం నుండి సాలూరు వస్తున్న 16 చక్రాల లారీ అదుపుతప్పి రోడ్డుమీద బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ కు స్వల్ప గాయాలు అయ్యాయి. డ్రైవరు క్యాబిన్లో ఉండి పోవడంతో అక్కడే ఉన్న కొంతమంది స్థానికులు ముందు ఉన్న అద్దాలు పగలకొట్టి బయటికి తీశారు. లారీ బోల్తా పడిన ప్రదేశంలో ఐదు అడుగుల దూరంలో విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ ఉంది. బోల్త పడిన లారీ ట్రాన్స్ఫార్మర్ కు తగిలి ఉంటే తగిలి ఉంటే డ్రైవరు సజీవ దహనం అయ్యేవాడిని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అక్కడ ఉన్న వారంతా ఊపిరి పీల్చుకున్నారు. ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి వాహనం బాల్తా పడిందని డ్రైవర్ తెలిపాడు.

ఉపాధ్యాయుల సమస్య వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఉపాధ్యాయుల సమస్య వెంటనే పరిష్కరించాలని మూడు, నాలుగు, ఐదు తరగతుల విలీనం రద్దు చేయాలని, జీవో 117 రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ విజయనగరం జిల్లా శాఖ కార్యవర్గ సమావేశంలో ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పాకలపాటి రఘువర్మ అన్నారు. అదే విధంగా 1998, 2008 ఎంటిఎస్ ఉపాధ్యాయులకు రెగ్యులర్ చేయాలని కోరారు. కేజీబీవీలకు వెంటనే ఎటువంటి షరతులు లేకుండా ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలన్నారు. జిల్లా అధ్యక్షులు షేక్ బుఖారిబాబు మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మేలు చేసే నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని కోరారు. అమ్మబడి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాత్రమే ఇవ్వాలని సూచించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పాలతేరు శ్రీనివాస్ మాట్లాడుతూ మెగా డీఎస్సీ ప్రకటించాలని, ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్లు ఉపాధ్యాయులకు ఇవ్వాలని కోరారు. అసంపూర్తిగా ఉన్న నాడు- నేడు పనులు ఈ ప్రభుత్వం పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బంకురు జోగినాయుడు,సి.హెచ్. కోటేశ్వర రావు, కె.శ్రీనివాసన్, జక్కుశివాజీ, కర్రిరవి, ఎమ్.వి.రమణ, వై సీతం నాయుడు, లంక రామకృష్ణ , జివివి ప్రసాద్ కర్రాసింహాచలం, ఎం. సత్యం నాయుడు పాల్గొన్నారు.

నారా లోకేష్ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కోళ్ళ

విశాలాంధ్ర - వేపాడ : విజయవాడ (ఏ) కన్వెన్షన్సెంటర్ లో జరిగిన ఎన్డీఏ శాసనసభ పక్ష నేత ఎన్నిక అనంతరం సభలో తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నారా లోకేష్ ను శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత్ కుమారి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎస్ కోటలో మంచి మెజారిటీతో గెలుపొంది నందుకు అభినందించారన్నారు. అలాగే ఆమెతో పాటు జిల్లాకు చెందిన సాలూరు ఎమ్మెల్యే గుమ్మడి సంధ్యారాణి పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనితతో పాటు మరి కొంతమంది మహిళా ఎమ్మెల్యేలు కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా శ్రీ ముత్యాలమ్మ తల్లి పసుపు కుంకుములు సమర్పణ

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండలం బాడాం గ్రామంలో గల శ్రీ ముత్యాలమ్మ తల్లికి మంగళవారం నాడు బాడాం గ్రామ భక్తులతో పాటుగా చుటు ప్రక్కల ఉన్న గ్రామాల నుంచి వచ్చిన భక్తులు తెల్లవారు జామున 5 గంటల నుంచి శ్రీ ముత్యాలమ్మ తల్లికి పసుపు కుంకములు సమర్పించుకున్నారు.

స్థానిక ఎస్ఐ చొరవతో సతివాడా విద్యార్థులకు రహదారి నిర్మాణం

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో సతీవడ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రోడ్ నిర్మాణం చేపట్టిన తెర్లాం ఎస్.ఐరమేష్ నాయుడు. సతివాడ విద్యార్థి తల్లితండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. విష్యాల్లోకి వెళ్తే ఆ గ్రామానికి స్కూల్ నిర్మించి దశాబ్దాల కాలం గడిచిన చదివుకునే విద్యార్థులకు స్కూల్ కు వెళ్లేందుకు త్రోవ లేక వర్షలు పడేటప్పుడు ముడుకుడు బురదల్లో చాలా ఇబ్బందులు పడుతూ సందుల్లో, గోందుల్లో వెళ్ళేవారు. ఆ గ్రామంలో తెర్లాం ఎస్.ఐ ఎదో సమస్యను పరిష్కరించెందుకు అటు వైపు వెళ్లగా విద్యార్థులు చదువుకునేందుకు స్కూల్కు వెళ్ళడానికి రహదారి కొరత అని, చదువు చెప్పేటందుకు ఉపాధ్యాయులు వెళ్ళేటందుకు కూడా రోడ్ మార్గం లేదని, సంవత్సరాలు తరబడి ఈ గ్రామానికి విద్య నేర్చుకునేందుకు స్కూల్ కు వెళ్ళడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారణి, అలాగే ఉపాధ్యాయులు కూడా స్కూల్ కు రావాలన్న పోవాలన్న చాలా ఇబ్బంది గా ఉందని స్థానిక పెద్దలు రోడ్ నిర్మానానికి సహకరిస్తాం అంటున్నారు తప్ప సహకరించడం లేదని స్థానిక ఎస్ఐతో ఆ స్కూల్ ఉపాధ్యాయులు వివరించారు. ఈ విష్యం తెలుసుకున్న ఎస్ఐ విద్యార్థులకు రోడ్ నిర్మాణం లేకపోతే ఎలా అని ఆ గ్రామ సర్పంచ్ చిట్టినాయుడు తో మాట్లాడి మీరు మీ గ్రామానికి స్కూల్ కు రహదారి నిర్మానం చెప్పడతారా, లేదా నన్నే నా సిబ్బంది తో దగ్గరుండి రోడ్డు నిర్మాణం చేసి స్కూల్ పిల్లలకు అప్పగించమంటారా అని ఎస్.ఐ సర్పంచ్, ఆ గ్రామస్థుల తో మాట్లాడగా మీ సహకారం ఉంటేనమే మే నిర్మాణం చేస్తానని సర్పంచ్ చిట్టీ నాయుడు తో పాటు పలువురు స్థానిక పెద్దలు ముందుకొచ్చి రోడ్డు నిర్మాణం చేపించడం జరిగింది అని, రానున్న రోజుల్లో ప్రభుత్వాలు ఈ గ్రామ స్కూల్ ను దృష్టిలో పెట్టుకుని సిసి రోడ్డు స్కూల్ వరకు నిర్మించిన్నట్లు అయితే పూర్తిగా కష్టాలు తొలగిపోతాయి అని సర్పంచ్ చిట్టీ నాయుడు తన గ్రామంలో కలిసిన విశాలాంధ్ర విలేకర్తో మంగళవారం తెలిపారు.

తెలుగువారి ఆత్మబంధువు రామోజీరావు : వాజీ చానల్ ఎండీ గణపతినీడి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : తెలుగు వెలుగులు ప్రసరింపచేసిన రామోజీ రావు తెలుగు వారి ఆత్మ బంధువు అని వాజీ చానల్ ఎండీ గణపతినీడి శ్రీనివాసరావు పేర్కొ న్నారు. వాజీ చానల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈనాడు ఈటీవీ అధినేత రామోజీరావు సంస్మరణ సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ అక్షరసూరీడు అస్తమించినా ఆ వెలుగులు శాశ్వతమని, ఆయన కీర్తి ఆచంద్రతారార్కమని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అదనపు ఎస్పీ ఆస్మా ఫర్హీన్ మాట్లాడుతూ రామోజీరావు బహుముఖ ప్రజ్ఞాశాలిఅని అభివర్ణించారు. ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పాకలపాటి రఘువర్మ మాట్లాడుతూ నిరంతర శ్రమ, నిత్యం కొత్తదనం కోసం తపన, చెక్కుచెదరని ఆత్మస్థయిర్యం ఆయన స్వంతమని అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జెసి నాయుడు, సిడబ్ల్యుసి ఛైర్పర్సన్ గోటేటి హిమబిందులు మాట్లాడుతూ మొక్కవోని సంకల్పంకలిగిన నిత్యకృషీవలుడు రామోజీ అని, పత్రికా రంగంపై చెరగని సంతకం రామోజీ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముందుగా రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రామోజీ ఆత్మకు శాంతి చేకూరాలని మూడునిమిషాలపాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ సంఘాల నాయకులు, ఈనాడు - ఈటీవీ సిబ్బంది, మార్గదర్శి సిబ్బంది, సాహిత్య సంస్థల ప్రతినిధులు, నాటకకళారంగానికి చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీపరదేశమ్మ వారి అనుపుమహోత్సవం

అలరించిన పలు కళాబృందాల నృత్య ప్రదర్శనలు
ఉర్రూతలూగించిన డాన్స్ బేబీ డాన్స్ నృత్యాలు
బక్కునాయుడుపేటలో పోటెత్తిన భక్తులు, బంధువులు

విశాలాంధ్ర - వేపాడ : మండల కేంద్రం వేపాడ శివారు బక్కునాయుడుపేట గ్రామస్థుల ఇలవేల్పు శ్రీపరదేశమ్మ అమ్మవారి పండగను పురస్కరించుకుని మంగళవారం అమ్మవారి అనుపుమహోత్సవం వైభవంగా జరిగింది. 15ఏళ్ల తర్వాత నిర్వహించిన ఈ పండగమహోత్సవచాటింపుఈనెల 2న వేయగా 10వ తేదిన తొలేళ్ల మహోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడ్ల బండ్ల పరుగు పందాలు, పౌరాణిక నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. అలాగే అమ్మవారి అనుపుమహోత్సవం సందర్భంగా శక్తి వేషాలు, బోజంకివానిపాలెం, రాయుడుపేట గ్రామాలకు చెందిన మహిళా కోలాటలములు, బల్లంకి గ్రామానికీ చెందిన డప్పు వాయిద్యాలతో అమ్మవారి ఊరేగింపు, అనుపుమహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అలాగే విశాఖకు చెందిన బాలు రైడర్స్ (గాజువాక) వారిచే ప్రదర్శించిన డాన్స్ బేబీ డాన్స్ నృత్య ప్రదర్శనలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ పండగ మహోత్సవంలో భక్తులు వేలాదిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నారా లోకేష్ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారిని మర్యాద పూర్వకంగా కలిసిన విజయనగరం శాసన సభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు. ఈ సందర్భంగా మొదటిసారి ఎమ్మెల్యేలుగా గెలిచిన ఇరువురు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఎన్డీయే శాసనసభ పక్ష సమావేశంలో విజయనగరం ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్నారు.

రూ.2 లక్షల జీవనజ్యోతి బీమా చెక్ అందజేత

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని బల్లంకి గ్రామానికి చెందిన గల్లా కాసులమ్మ గత కొద్ది రోజుల క్రితం మరణించింది. ఈమెకు వేపాడ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్లో ఖాతా కలిగి ఉండడంతో ప్రధాన మంత్రి జీవనజ్యోతి పథకంలో భాగంగా మృతురాలు 430 రూపాయలు కట్టడంతో ఆమె మరణం అనంతరం నామిని అయినటువంటి భర్త ఈశ్వరరావుకు రూ.2 లక్షల రూపాయల భీమా సొమ్ము మంజూరు అవ్వగా గ్రామానికి చెందిన సిఎస్పి సారికి ఈశ్వరరావు ఆధ్వర్యంలో బ్యాంక్ మేనేజర్ జగన్మోహన్ చేతుల మీదుగా బీమా చెక్ను నామిని ఈశ్వరరావుకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శోభన్ బాబు, సిబ్బంది చంద్ర బాబు నాయుడు, క్యాషియర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం ప్రత్యక్ష ప్రసారం : ఎం.డి.ఓ రూపేష్

విశాలాంధ్ర - లక్కవరపుకోట : నేడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని ఎండిఓ కే రూపేష్ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలోని భద్ర మహంకాళి ఆలయం ఎదురుగా ఖాళీ స్థలంలో ఎల్ఈడి తెరలు ద్వారా ఉదయం 9:30 నుంచి ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని 11:30 కు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం ప్రజలు వీక్షించొచ్చని తెలిపారు ఈ ప్రమాణ స్వీకార ఈ కార్యక్రమము సందర్భంగా ఈ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవధాన్యాలు సాగు... నేలతల్లి బాగు

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండలం, గరుగుబిల్లి గ్రామంలో విజయనగరం జిల్లా ప్రాజెక్టు (ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్ నేచురల్ ఫార్మింగ్ (రైతు సాధికార సంస్థ) మేనేజర్ ఎం. ఆనందరావు ఆధ్వర్యంలో నవధాన్యాలు కిట్లు తయారు చేయించడం జరిగింది . 10 కేజీలు నవధాన్యాల విత్తనాలు కలిగిన కిట్టు ఒకటి ఎకరం విస్తీర్ణమునకు సరిపడును. ఈ నవధాన్యాల కిట్లలో పచ్చిరొట్టకు సంబంధించి జీలుగ, జనుము విత్తనాలును పప్పు జాతికి సంబంధించి మినుములు, పెసలు, చిక్కుడు విత్తనాలును, నూనె జాతి సంబంధించి నువ్వులను, సుగంధి ద్రవ్యాలకు సంబంధించి మెంతులను, ధాన్యపు గింజలకు సంబంధించి రాగులు, మొక్కజొన్న, గంటేలు, మరియు తీగజాతికి సంబంధించి ఆనప, దోస మరియు చిక్కుడు విత్తనాలను ఈ నవధాన్యాల కిట్లలో కలపడం జరిగింది. ఈ నవధాన్యాలు సాగు చేయటం వలన ప్రయోజనాలు నేల గుల్లభారీ వానపాములు వృద్ధి చెందును, పశువులకు పచ్చి మేతగా ఉపయోగపడును, నేలకోతను అరికట్టును, నేలలో సేంద్రియ కర్బన శాతం పెరుగుతుంది, జీవ వైవిధ్యం పెరిగి మొక్కకు పోషకాలు లభ్యత పెరుగుతుంది, చీడపీడలు, తెగుళ్లను తట్టుకుంటుంది. అందువలన స్థానిక రైతులకు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వారు ఈ అంశాలను తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏవై శంకర్రావు, స్థానిక యూనిట్ ఇంచార్జ్ బూరాడ శ్రీనివాసరావు, విఏఏ రమణమ్మ, ఐ.సి. ఆర్.పి. పాచిపెంట. శివకుమార్, రైతులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్మోహన్రెడ్డిని కలిసిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల మాజీ ఎమ్మెల్యేలు, మాజీ డిప్యూటీ సిఎం, మాజీ మంత్రులు, విజయనగరం జిల్లా పార్టీ అధ్యక్షుడు, అధికార ప్రతినిధి తదితరులు మంగళ వారం కలిశారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ నేతల ఓటమికి గల కారణాలు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, రానున్న రోజుల్లో వ్యవహరించాల్సిన విధానాలపై జగన్మోహన్ రెడ్డి పలు సూచనలు చేశారు. పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డిని కలిసిన వారిలో ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, విజయనగరం జిల్లా పార్టీ అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన క్రిష్ణ దాస్, మాజీమంత్రి ధర్మాన ప్రసాదరావు, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వరుదు కళ్యాణి, ఎమ్మెల్సీ కుంభా రవిబాబు తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ కాలనీలో చేతి పంపుల మరమ్మతులు చేపట్టాలి

కాలనీ ప్రజలు డిమాండ్

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణం ఇందిరమ్మ కాలనీలో గత రెండు నెలలుగా నాలుగు తాగు నీరు చేతి పంపులు పని చేయక పోవడంతో తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సమస్య పరిష్కారం చేయాలని స్థానిక సచి వాలయంలో, మరియు బోర్ మెకానిక్కులకు, సంబంధిత ఏ.ఇకి ఫిర్యాదు చేసినా మం``మ్మత్తులు నేటి వరకు చేపట్టక పోవడంతో మున్సిపల్ అధికారులు తీరుపై తీవ్ర స్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ ప్రజలు సంబంధిత సిబ్బందిని ఏమని అడిగితే మెటీరియల్ లేవు అంటున్నారని, వేసవి కాలంలో తాగునీరు కోసం సమస్య లు లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులు ఆదేశాలు జారీ చేసిన మున్సిపల్ అధికారులు ఎందుకు స్పందించడం లేదని ఇది పాలకుల నిర్లక్ష్యం మా...? లేక అదికారుల నిర్లక్ష్య మా.....? తెలియడం లేదుని తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు.

పారిశుధ్యం మెరుగునకు ప్రజలు సహకరించాలి

మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణ ప్రజలు పారిశుధ్యం మెరుగుకు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ పారిశుధ్య వాహనాలకు అందించాలని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి పిలుపునిచ్చారు.మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా రెవెన్యూ ఆఫీసర్, మున్సి పల్ అసిస్టెంట్ ఇంజనీర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీరు, వార్డు ఎమినిటీ సెక్రటరీ మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ లతో మునిసిపల్ మార్కెట్, మేదరబంద షాపింగ్ కాంప్లెక్స్, రాణి మల్లమ్మ దేవి పార్కులో గల నీళ్ల ట్యాంకు మరియు పోలీస్ స్టేషన్ కు ఎదురుగా ఉన్న నీళ్ల ట్యాంకులను పరిశీలించారు. మేదర బంద షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఉన్న డ్రైన్ ను పరిశీలించి కాలువలో పూడికలు తొలగించవలసిందిగా ఆదేశించారు. మునిసిపల్ మార్కెట్లో షాపులను పరిశీలించి వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న షాపులు యజమానులు కాలువలు నిర్మించాల్సిందిగా మరియు మెయిన్ గేట్ ఏర్పాటు చేయవలసిందిగా కోరగా వాటికి అంచనాలు తయారు చేయాలని అసిస్టెంట్ ఇంజనీ ను ఆదేశించారు. తదుపరి రాణి మల్లమ్మ దేవి పార్కు వద్ద ఉన్న నీళ్ల ట్యాంకును మరియు పోలీస్ స్టేషన్కు ఎదురుగా ఉన్న నీళ్ల ట్యాంకులను పరిశీలించారు.

ఇంటర్ విద్యార్థి అనుమానాస్పద మృతి

హత్యచేసి మృతదేహాన్ని పడేశారని బంధువులు ఆరోపణ
సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ శ్రీనివాసరావు

విశాలాంధ్ర - నెల్లిమర్ల : నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని తూర్పు మహారాజుపేట (కొండపేట)కు చెందిన ఇంటర్ విద్యార్థి కారెపు చైతన్య(16) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. స్థానికులు, బంధువులు అందించిన వివరాలు ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లిన చైతన్య రాత్రికి కూడా ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు వెదకడం ప్రారంభించారు. మంగళవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో కొండపేటను అనుకుని ఉన్న కొండపై విగతజీవిగా కనిపించాడు. చైతన్య శరీరమంతా గాయాలు ఉన్నాయి. దీంతో స్నేహితులే చైతన్యను హత్యచేసి ఉంటారని స్థానికులు, బంధువులు భావిస్తున్నారు. మద్యం, గంజాయి మత్తులో ఘాతుకానికి పాల్పడి ఉండవచ్చునని చెబుతున్నారు. మృతదేహం వద్ద రక్తపు మరకలతో కూడిన రాళ్లు లభ్యం కావడంతో అదే దిశగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అలాగే మృతుడి ముఖంపైనా, తల వెనుక గాయాలు ఉండటం స్థానికుల వాదనకు మరింత బలం చేకూరుస్తోంది. డాగ్ స్క్వాడ్ తో కలిసి క్లూస్ టీమ్ సంఘటన స్థలాన్ని పరిశీలించింది. బొబ్బిలి డీఎస్పీ శ్రీనివాసరావు, విజయనగరం టూ టౌన్ సిఐ, డెంకాడ ఎస్సై కృష్ణమూర్తి సంఘటనా స్థలానికి చేరుకుని, స్థానికులను ఆరాతీశారు. వారం రోజుల క్రితం చైతన్య స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడుతుండగా గొడవ జరిగినట్లు స్నేహితులు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం నెల్లిమర్ల వెళ్ళి వచ్చిన చైతన్య కనిపించలేదని కుటుంబ సభ్యులు చెప్పారు. ఆధారాల సేకరణ అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇదిలా ఉంటే బాలుడి తండ్రి గతంలోనే మృతి చెందారు.

డెంకాడ పీహెచ్సీని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి భాస్కరరావు

విశాలాంధ్ర - డెంకాడ : మండలం లోని డెంకాడ పీహెచ్సీని మంగళ వారం జిల్లా వైద్య శాఖ అధికారి ఎస్ భాస్కర రావు సందర్శించారు ఈ సందర్భంగా పీహెచ్సీని క్షుణ్ణంగ పరిశీలించారు ఈ సంద ర్భంగా మాతా శిశు సంరక్షణ ప్రాధాన్యతగా పని చేయాలని ఆసుపత్రిలో సహజ ప్రసవాలు జరగాలని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచి మరింత ఉన్నత ఆరోగ్య కార్యక్రమాలు ప్రజలకు తీసుకెళ్లాలని ఆదేశించారు శతశాతం వ్యాధి నిరోధక టీకాలు అందించాలని డయేరియా వ్యాధి ప్రజల ప్రబలకుండా వచ్చే వర్షాకాలానికి అనుగుణంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని (హెచ్బిఎన్సి) (హెచ్బివైసి) కార్యక్రమాలపై సమీక్షించాలని ఆశ కార్యకర్తలు ప్రతిరోజు క్రమం తప్పకుండా ఆశ లాగి అవ్వాలని తెలిపారు విధులను నిర్లక్ష్యం వహించకుండా ప్రభుత్వ సేవలను అందిస్తే చక్కటి ఫలితాలు వస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం శివరామకృష్ణ వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు .

సీజనల్ వ్యాధులపై ప్రజల అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ పూజా

విశాలాంధ్ర- మెరకముడిదాం : మండలంలో వర్షాలు కురుస్తున్న కారణంగా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని మెరకముడిదాం పీ.హెచ్.సి, డాక్టర్ పూజా మంగళవారం నాడు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లకు ఎంఎల్ హెచ్పిలకు సమావేశం లో డాక్టర్ పూజ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అందువలన అన్ని సచివాలయం పరిధిలో ఉన్న సిబ్బందికి గ్రామాల్లో పారిశుద్ధ్యం చేయించుకోవాలని సూచించారు. అలాగే ఎప్పటికప్పుడు పారిశుధ్యం పనులు చేపట్టవలసిన బాధ్యత పంచాయతీలపై ఉందని ఆమె తెలిపారు. ఆశా వర్కర్లకు ప్రతి ఇంటికెళ్లి సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకి తెలియపరచవలసిందిగా ఆశా వర్కర్లను కోరడమైనది. ఏది ఏమైనాప్పటికీ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామారావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం నేడే

ప్రజారంజక పరిపాలనకు శ్రీకారం
తెదేపా పట్టణ అధ్యక్షుడు ప్రసాదుల లక్ష్మి వరప్రసాద్

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నాలుగవసారి ప్రమాణ స్వీకార కార్యక్రమం నేడు కేసరపల్లి వేదికగా ఘనంగా జరగనుందని ఆ పార్టీ విజయనగరం మండల అధ్యక్షుడు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్ అన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, పార్టీ నాయకులు ఐవీపీ రాజు, పోల్ నాయుడు, ఆల్తి బంగారు రాజు లతో కలిసి మంగళవారం ఆయన మాట్లాడుతూ వైకాపా రాక్షస పాలనకు చరమగీతం పాడిన ప్రజలు ఎన్డీఏ కూటమిని ఆశీర్వదించారన్నారు. గత ఎన్నికలలో 151 స్థానాలు ఇచ్చిన ప్రజలను వైకాపా ప్రభుత్వం గడచిన ఐదేళ్లు నిలువునా మోసగించిందన్నారు. అభివృద్ధిని విస్మరించిన వైకాపాకు తగిన సమయంలో ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పారన్నారు. అధికార గర్వంతో వై నాట్ 175 అన్న వైకాపాను ప్రజలు 11 స్థానాలకే పరిమితం చేశారన్నారు. గతంలో ఎన్నడూ కనీ, విని ఎరుగని రీతిలో ప్రజలు ఎన్డీఏ కూటమికి, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి 135 స్థానాలు ఇచ్చి అనుభవిజ్ఞుడైన చంద్రబాబు నాయుడుని ఆశీర్వదించారన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఆలోచన చేసే నిరంతర ప్రజా శ్రామికుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నేడు ముఖ్యమంత్రిగా నాలుగవసారి ప్రమాణ స్వీకారం చేస్తున్న ఆయనకు విజయనగరం నియోజకవర్గ కమిటీ తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

ఎన్డీయే కూటమి ప్రమాణ స్వీకారం ప్రత్యక్ష ప్రసారం

అన్ని మండల, మున్సిపల్ కేంద్రాల్లో ఏర్పాట్లు
చారిత్రక కట్టడాలకు విద్యుత్ దీపాలతో అలంకరణ

విశాలాంధ్ర - విజయనగరం : సాధారణ, అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో బుధవారం ఎన్డిఏ కూటమి ప్రభుత్వం కొలువు దీరనుంది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, ఇతర మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం గన్నవరం వద్ద కేసారి పల్లిలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా జిల్లా ప్రజలంతా వీక్షించేందుకు యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం ఉదయం 10.00 గంటలు నుంచి ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం జిల్లా కేంద్రంలో, అన్ని మండలాల్లో ప్రారంభమవుతుంది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుగారు ఉదయం 11.27 నిమిషాలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దీన్ని ప్రత్యక్షంగా తిలకించేందుకు మున్సిపాలిటీలు, మండల కేంద్రాల్లో భారీ ఎల్ఈడి స్క్రీన్లు, టివి సెట్లను ఏర్పాటు చేశారు. విజయనగరంలోని కలెక్టరేట్ ఆడిటోరియంతో పాటు, ఆనందగజపతి ఆడిటోరియంలో కూడా ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.

చారిత్రక కట్టడాలకు విద్యుత్ దీపాలు :

ఒక పండుగ వాతావరణంలో ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబునాయుడు, ఇతర మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, ప్రభుత్వ సూచనల మేరకు జిల్లా కేంద్రంలోని చారిత్రక కట్టడాలను, ప్రభుత్వ భవనాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయం, గురజాడ స్వగృహం, విజయనగరం కోట, మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల, మహారాజా సంస్కృత కళాశాల, కలెక్టరేట్ కాంప్లెక్స్, జిల్లా పరిషత్ కార్యాలయం, మర్రిచెన్నారెడ్డి భవనం (డిఆర్డిఏ), ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ కాంప్లెక్స్, మున్సిపల్ కార్యాలయం, ఆర్ అండ్ బి కార్యాలయం, పంచాయితీరాజ్ భవనం, దేవాదాయశాఖ కార్యాలయం తదితర భవనాలను అలంకరించారు. సోమవారం రాత్రి నుంచే ఈ కట్టడాలు విద్యుత్ వెలుగులతో కాంతు లీనుతున్నాయి.

కూనాయవలసలో పూడిక తీతలు

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో మంగళవారం కూనాయవలస గ్రామ పంచాయితీలో సర్పంచ్ బోడేల విజయ బాబు ఆధ్వర్యంలో కాలువలులో పూడిక తీయించామని, గ్రామ సర్పంచ్ విజయబాబు విలేకర్లతో మాట్లాడుతూ గ్రామ పారిశుద్ధ పనులు చేపట్టామని, వర్షాకాలం ముందు ఉండడం వలన ప్రజలు ఎవరికీ విషపూరితమయిన దోమలు కుట్టి జ్వరాలు ఎవ్వరికి రాకుండా గ్రామం అంతటా పరిశుభ్రంగా ఉంచాలని కాలువలు శుభ్రత కార్యక్రమం చేపట్టమని విలేకర్‌తో సర్పంచ్ విజయబాబు తెలిపారు.

పారిశుద్ధ్య విధానంలో మెరుగైన మార్పు తీసుకొని రావాలి

కమిషనర్ ఎంఎం నాయుడు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరంలో పారిశుధ్య విధానంలో మెరుగైన మార్పు తీసుకురావాలని, లేదంటే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ ఎంఎం నాయుడు స్పష్టం చేశారు. ఈ మేరకు ఈరోజు నగరపాలక సంస్థ కార్యాలయంలో పారిశుధ్య పర్యవేక్షకులు, సచివాలయ శానిటరీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అంశాలవారీగా పారిశుధ్య విధానంలో చేపడుతున్న చర్యలు గుర్చి సమీక్షించారు. రానున్న వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుండి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ఇందుకు అవసరమైన పనిముట్లు, యంత్రాలు తదితర అంశాలపై సమగ్ర నివేదికలు రూపొందించి అందించాలన్నారు. సచివాలయాల వారీగా ఆయా పరిధిలో నెలకొన్న పారిశుద్ధ్య లోపాలను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన కాలువల్లో పూడికతీతలు నిలిచి ఉన్న పరిస్థితులపై ప్రస్తావించారు. ఏది ఏమైనా వర్షాలు కురిసే సమయాని కన్నా ముందుగానే కాలువల్లో పూడుకితీత పనులు పూర్తి కావాలని ఆదేశించారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించాలని చెప్పారు. దోమల నియంత్రణకు కార్యాచరణ అమలు చేయాలని చెప్పారు. లార్వాదశలోనే దోమలను నియంత్రించాలని, అందుకు అవసరమైన ఏంటి లార్వా ఆపరేషన్ ను పకడ్బందీగా అమలు చేయాలని చెప్పారు. చెరువులు, కుంటలలో ఆయిల్ బాల్స్ పిచికారిని ముమ్మరం చేయాలన్నారు. ప్రతి ఇంటి వద్ద ఉన్న సెప్టిక్ గొట్టాలకు నెట్లు అమర్చే విధంగా ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు. మొక్కలను విరివిగా నాటేందుకు అవసరమైన స్థలాల వివరాలను తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. పాఠశాలలు పునః ప్రారంభమవుతున్న దృష్ట్యా విద్యార్థులకు అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు పరిస్థితులపై తనిఖీలు చేయాలన్నారు. నగరంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధం అయ్యేంతవరకు అవిశ్రాంత కృషి చేయాలన్నారు. ఇందుకోసం ఆకస్మిక తనిఖీలను చేపడతామని చెప్పారు. నగరంలో ఉన్న భోజనశాలల చుట్టూ పరిశుభ్ర వాతావరణ ఉండేవిధంగా పరిశీలించాలన్నారు. ఆహార పదార్థాలు తాజాగా, పరిశుభ్రంగా ఉన్నాయా లేదా అనేది గమనించాలన్నారు. వీధి కుక్కలకు శతశాతం స్టెరిలైజేషన్ అయ్యేవిధంగా చూడాలన్నారు. సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు తాము చేస్తున్న కృషికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. క్షేత్రస్థాయి నుండి పారిశుద్ధ్య విధానాల్లో సమూల మార్పులు తీసుకొచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, పారిశుధ్య పర్యవేక్షకులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

కొత్త తహశీల్దార్‌పైనే రైతుల ఆశలు

మరో పది రోజులలో ప్రస్తుత తహశీల్దార్‌ల బదిలీలు

పెండింగ్‌లో జామి అగ్రహారం, సర్వే.నెం.460 సమస్యలు

విశాలాంధ్ర - జామి : రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఎన్నికలనిమిత్తం బదిలీలపై వచ్చిన ఆయా మండలాల తహశీల్దార్‌లు మరో పదిరోజులలో సొంత జిల్లాలకు వెళ్ళనున్నారు. ఎన్నికల నిమిత్తం ఇతర జిల్లాలనుంచి వచ్చిన తహశీల్దార్‌లు ఆయా మండలాలలో ఉన్న దీర్ఘకాలిక సమస్యలపై దృష్టి సారించలేదు. ఎన్నికలు విదుల నేపథ్యంలో తూతూ మంత్రంగానే పాలన చేసారనే చెప్పాలి. ఇక కొత్తగా బదిలీలపై తహశీల్దార్‌లను నియమించేందుకు అధికార యంత్రాంగం ఇప్పటికే ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా జామి మండలానికి కొత్త తహశీల్దార్ ఎవరనే విషయమై ప్రస్తుతం మండలంలో తర్జన భర్జన పడుతున్నారు. కొన్ని తరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలుగా రైతులను ఇబ్బంది పెడుతున్న జామి అగ్రహారం భూములకు పట్టాలు, సర్వే.నెం. 460కి హక్కుల విషయమై తహశీల్దార్‌ల నిర్ణయం కీలకంగా మారింది.

జామి అగ్రహారం సమస్య ఏమిటంటే..

మండల కేంద్రం, చుట్టు పక్కల గ్రామాల పరిదికి విస్తరించి దాదాపు 2600 ఎకరాల భూమి ఇనాం భూములుగా ఉన్నాయి. రైతుల సాగులో కొన్ని తరాలుగా ఉన్న ఈభూములలో కొన్ని భూములకు ఇనాం దారులు తెలియడంతో రైతులు వారినుంచి హక్కులు రాయించుకున్నారు. అధిక భాగం రైతులు ఇనాం దారులు తెలియకపోవడంతో ఏళ్ళ తరబడి ఎదురుచూపులు చూస్తున్నారు. అనేక మంది తహశీల్దార్‌లు ఈసమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఈతరుణంలో గతంలో పనిచేసిన జి. హేమంత్‌కుమార్ నోటిఫికేషన్ సైతం ప్రకటించారు. అగ్రహారం భూముల రైతులకు పట్టాలు చేసేందుకు అంతా సిద్ధం అనే సమయంలో ఎన్నికల బదిలీలలో ఆయన ఇక్కడనుంచి వెళ్ళవలసి వచ్చింది. అంతే తిరిగి యధావిదిగా కథ కంచికి చేరింది. అవగాహన ఉన్న తహశీల్దార్ తప్ప వేరొకరు ఈసమస్యను పరిష్కరించలేరని రెవెన్యూ వర్గాలే చెబుతున్నాయి.

సర్వే.నెం.460 సమస్య ఏంటంటే..

జామి -ఎస్‌కోట రహదారిలో సర్వే నెం.460లో దాదాపు 90 ఎకరాల భూములు రైతుల సాగులో ఉన్నాయి. ఇవి కూడా హక్కుదారులైన ఇనాం దారులు ఎవరనేది తెలియక రైతులు అయోమయంలో ఉన్నారు. కొందరు రైతులు ఇనాందారులను గుర్తించి రిజిస్ట్రేషన్ కూడా, చేయించుకున్నారని చెబుతున్నారు. కానీ చాలా మంది రైతులకు చిన్న చిన్న బాగాలుగా ఉండడంతో వాటిని సాగు చేసికుని జీవనం సాగిస్తున్నారు. ఈనేపథ్యంలో కొందరు తాము ఈభూములకు ఇనాందారులమని రెవెన్యూకు ఫిర్యాదు చేయడంతో పాటు కోర్టును ఆశ్రయించారు. దీంతో రైతులు, ఇనాందారుల పోరు మొదలైంది. ఇదే సమయంలో విశాఖ. రాయపూర్ జాతీయ రహదారి ఇదే భూములపై రావడంతో ప్రభుత్వం పరంగా రైతులకు కొంత వాటా, ఇచ్చి మిగిలిన వాటాను ఇనాందారులపేరు నిల్వ ఉంచారని తెలిసింది. దీనిపై రైతులు హైకోర్టును ఆశ్రయించినట్లుగా సమాచారం. తమ భూములకోసం రైతులు పోరాడుతునూ ఉన్నారు.

ఎంసెట్ ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : మంగళవారం విడుదలైన ఎంసెట్ ఫలితాలలో శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు జోనల్ ప్రిన్సిపల్ కే శ్రీధర్, ఏ ఓ కే మధు తెలిపారు. వీరిలో జి.శ్రీనిధి 55, బి.సందీప్ శంకర్ 312, ఆర్‌జిఎస్‌ఆర్ శ్రీ వాసంతి 995,ఎస్ రోషిని 16 40, ఎన్ ఎన్ ఈశ్వర్ అక్షయ్ 2069, టి ఏ కార్తీక్ వర్మ 27 86 ఎన్ శ్రీ గణేష్ 28 44 ర్యాంకులు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకు వచ్చారని తెలిపారు. ఇప్పటికే శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శనలు కనబరిచి ఎన్నో విజయాలను సాధించారన్నారు. ఇంతటి ఘన విజయానికి కారుకులైనటువంటి ఉపాధ్యాయ సిబ్బందికి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. వీరిని అభినందించిన వారిలో ప్రిన్సిపల్స్ డి.విశ్వేశ్వరరావు, ఆర్.శ్రీధర్‌రావు, సిహెచ్ రాంబాబు తదితరులు ఉన్నారు.

నేడు చంద్రబాబు ప్రమాణ స్వీకారం వీక్షణకు ఏర్పాట్లు

విశాలాంధ్ర - నెల్లిమర్ల : రాష్ట్ర ముఖ్య మంత్రిగా బుధవారం చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయ నున్న సందర్భంగా సదరు కార్యక్రమాన్ని లైవ్ లో వీక్షించేందుకు నెల్లిమర్ల పట్టణంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు నగర పంచాయతీ కమిషనర్ పి బాలాజీ ప్రసాద్ తెలిపారు. దీని కోసం స్థానిక బైరెడ్డి సూర్యనారాయణ మున్సిపల్ కల్యాణ మండపంలో ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. పట్టణవాసులు అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ సూచించారు.

ప్రతీ మంగళవారం మెగా వైద్య శిబిరం

సాయి ఆసుపత్రిలో జనరల్ మెడిసిన్ వైద్యులచే ఉచిత సేవలు

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : ప్రతీ మంగళవారం పట్టణంలోని సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి(డాక్టర్ శ్రీరామమూర్తి) ఆసుపత్రిలో జనరల్ మెడిసిన్ వైద్యురాలు డాక్టర్ అక్కెన సుధా మాధురిచే మెగా వైద్యశిబిరం నిర్వహించి ఉచిత వైద్యసేవలు అందజేయనున్నట్లు ఆసుపత్రి ఎండీ డాక్టర్ అక్కెన శ్రీరామమూర్తి తెలిపారు. ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్, వాసవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలోఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయి ఆసుపత్రిలో ఎప్పటినుంచో పేదవారికి వైద్యసేవలు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఈ సేవలకు వాసవీక్లబ్, ఆర్యవైశ్య సంఘాలు కూడా ముందుకు వచ్చి సహకరించటం చాలా సంతోషకరమన్నారు. ఈ వైద్యశిబిరంలో జ్వరం, దగ్గు, ఆయాసం, బిపి, ఊపిరితిత్తుల సమస్యలకు ఉచితంగా తనిఖీలు చేసి అవసరమైనవారికి రక్తపరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామని తెలిపారు. ఆసుపత్రిలో జాయిన్ అయిన వారికి అతి తక్కువ ఖర్చుతో వైద్యసేవలు అందిస్తామన్నారు. ఈ ఆసుపత్రిలో ఎముక్నులు, కీళ్ల కుసంబంధించిన స్పెషాటిలీతో పాటు, జనరల్ సర్జరీ, ఈఎన్ టీ, జనరల్ మెడిసిన్, న్యూరో సర్జరీ, న్యూరాలజీ వంటి సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలతో పాటు క్రిటికల్ కేర్ యూనిట్ కూడా అందుబాటులో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెత్సా సత్యనారాయణ మూర్తి, వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ చెన్నా బుచ్చి జనార్ధనరావు, కట్టమూరి రత్నారావు, మండవిల్లి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌ని బాల కార్మిక రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి

కేసలి అప్పారావు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని బాల కార్మిక రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు తెలిపారు. ఈ రోజు విజయనగరం తోటపాలెంలో తన క్యాంపు కార్యాలయంలో నేడు జరగబోవు అంతర్జాతీయ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బాల కార్మిక వ్యతిరేక మాసం నేపథ్యంలో విజయవాడకి చెందిన క్రాఫ్ వారు రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ ఇన్చార్జి అధికారి యాళ్ళ నాగరాజు, సిబ్బంది బి.రామకోటి, వి.సంధ్య, చైల్డ్ లైన్ సిబ్బంది సి హెచ్ అరుణ్ కుమార్, వి.మీనా వైసిబి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు జీ .ఝాన్సి రాణి మరియు ఫాల్గుణ పాల్గొన్నారు. బడి ఈడు పిల్లలు అందరూ పాఠశాలల్లో విద్యను అభ్యసించాలి నీ, ఏ ఒక్క బాలలను పనిలో గానీ ప్రమాద భరిత రంగాల్లో పెట్టుకుంటే వారిపై కేసులు నమోదు చేసి శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బాలలుతో బాలలు కోసము పనిచేస్తున్న ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రతి నిధులు రాష్ట్రంలో బాలకార్మికులు లేకుండా ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టి వాటిపై అవగాహన కల్పించడం చేయాలని కోరారు. ముఖ్యంగా అంగన్వాడీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, కార్మిక శాఖ, పోలీసు శాఖ, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, రైల్వే శాఖ, మున్సిపల్, పంచాయతీ, రెవెన్యూ శాఖ, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మరియు ఇతర శాఖల భాగస్వామ్యంలో పూర్తి స్థాయిలో బాల కార్మిక వ్యవస్థను రూపు మాపి 2025 చివరి నాటికి రాష్ట్రాన్ని పూర్తి స్థాయిలో బాలకార్మిక రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దడము జరుగుతుందని తెలిపారు.

ఎంసెట్ ఫలితాలలో నారాయణ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఎంసెట్ ఫలితాలలో విశాఖపట్నం నారాయణ వసతిగృహంలో చదువుకున్న విజయనగరం జిల్లాకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తము ఫలితాలు సాధించినట్లు ఉత్తరాంధ్ర డిజిఎం డి హనుమంతరావు విజయనగరం జిల్లా ఏజీఎం ఆర్ విశ్వేశ్వరరావు తెలిపారు వీరిలో వెయ్యిలోపు మజ్జి రిషి వర్ధన్ 63, ఏ హేమంత్ 82 సృజన్ నారాయణ 93, డి మాధవరావు115, డి రేవంత్ ఈశ్వర్ 130 , బానుప్రకాష్ 140, బి. భరత్ కుమార్ 154 , హర్షవర్ధన్ నాయుడు 215, వై. దినేష్ క్రిష్ణ 245, పి. రేవంత్ సాయి 285 , మనోజ్ కూమార్ బొత్స 450 , జి. రాజు వర్ధన్ 497,జి. దుర్గాప్రసాద్ 534 , బి. హర్షవర్ధన్ 625 , పుష్యమ మిత్ర 658, ఎం ద్రాక్షయిని 737 బి. కుసుమ తేజ 757, జె సాయి వెంకట అరుణ మోహిత్. 772 తో పాటు మరెన్నో ర్యాంకులు సాధించామన్నారు ఇప్పటికే నారాయణ విద్యాసంస్థలు అనేక విజయాలను సాధించడం జరిగిందన్నారు ఇటువంటి విజయాలను అందించిన కళాశాల సిబ్బందికి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు.